ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 138
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 07-12-2023

జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన
జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV
జయభేరి

## జయభేరి అక్షర తూటా



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సంతకం చేసే రోజు ఇది..

టిఆర్ఎస్ నేతలకు అప్పుడే సెటైర్లు
చేయడానికి తయారవుతున్నారు..

సిగ్గుండాలి... పదవి చేపట్టక మునుపే
ఇంత తొందర ఎందుకో...

తొందరపడకు సుందర వాదన ముందర ఉంది ముసళ్ళ
పండుగ 10 సంవత్సరాల పాలనలో దోచుకుంది ఎంత
దాచుకుంది ఎంత అంతా బయటికి తీయొద్దు...

అంటున్నారు తెలంగాణ కాంగ్రెస్ అభిమానులు..

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889


'జయభేరి'
కౌంటర్ విత్
కడారి కామెంట్స్



... 2 లో









# నేడే రథసారధికి పట్టాభిషేకం

## సోనియా, రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం

తెలంగాణ ముఖ్యమంత్రిగా గురువారం రేవంత్ రెడ్డి ప్రమాణం చేయనున్నారు. దీని కోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశంలోని ప్రముఖులకు ఆహ్వానం వెళ్తోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జగన్ మోహన్ రెడ్డిని అహ్వానించారు. ఆయనతోపాటు ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబును పిలిచారు. తెలంగాణ మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను కూడా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పిలిచారు. తమిళనాడు సీఎం స్టాలిన్ని కూడా ఆహ్వానం అందింది. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఆహ్వానాలు అందాయి. ఎన్నికల్లో సహాయక సహకారాలు అందించిన తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్తోపాటు గాదె ఇన్నయ్య, హరగోపాల్, కంచె ఐలయ్యను ఆహ్వించారు. వివిధ కుల సంఘాల లీడర్లను కూడా ఆహ్వానం పలికారు. ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా సహా ఇతర నేతలందర్నీ ఆహ్వానించారు.




# ఇప్పుడు ఏం చేద్దాం..

## గులాబీకి చేరిన నేతల్లో అంతర్మధనం

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 6:

తెలంగాణ ఎన్నికల ఫలితం పలువురు నేతలను సందిగ్ధంలో పడేసింది. వివిధ కారణాలతో పార్టీలను వీడి ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ లో చేరిన వారి అంచనాలను ఎన్నికల ఫలితాలు తలకిందులు చేశాయి. తదుపరి కార్యాచరణ, రాజకీయ ప్రణాళికలపై వారంతా ఇప్పుడు సమాలోచనలు చేస్తున్నారు. ఐదేళ్లు వేచిచూడడమా, లేదంటే తిరిగి వెళ్లడమా అన్నది తేల్చుకోలేకపోతున్నారు,ఎన్నికలకు కొన్నిరోజుల ముందు కాంగ్రెస్ నుంచి పెద్దసంఖ్యలో ముఖ్య నాయకులు బీఆర్ఎస్ కండువా వేసుకున్నారు. జూబ్లీహిల్స్ టికెట్ దక్కకపోవడంతో విష్ణువర్దన్ రెడ్డి హస్తం పార్టీని వీడారు. నాగర్ కర్నూల్ నుంచి నాగం జనార్దన రెడ్డి కారెక్కారు. సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన మట్టా దయానంద్, కోడూరి సుధాకర్ కూడా పార్టీని వీడారు. జడ్చర్ల నుంచి ఎర్ర శేఖర్, భువనగిరి నేత జిట్టా బాలకృష్ణారెడ్డి హస్తం గూటిని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నల్గొండ నుంచి ముఖ్య నేత చెరుకు సుధాకర్ కూడా ఎన్నికలకు ముందే కాంగ్రెస్కు బైబై చెప్పారు. మల్కాజిగిరి నుంచి నందికంటి శ్రీధర్ ది కూడా అదే పరిస్థితి. వారితోపాటు పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి జనగామకు చెందిన పొన్నాల లక్ష్మయ్య, మునుగోడు

మిగతా 2 లో





# దివ్యాంగురాలికి రేవంత్ ఆహ్వానం



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 6 :

నాంపల్లికి చెందిన దివ్యాంగురాలు రజినీకి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం పంపారు. నెల రోజుల కిందట నాంపల్లికి చెందిన వికలాంగురాలు రజినీ అనే యువతి గాంధీభవన్లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ని కలిసింది. తాను పీజీ పూర్తి చేశానని, ఉద్యోగం రాలేదని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఉద్యోగం ఇవ్వడం లేదని తన ఆవేదనను వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 7వ తేదీన ఏల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ సీఎం అభ్యర్థి ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా దివ్యాంగురాలిని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే తన అర్హతలకు తగ్గ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీ స్కీముల కార్డుపై రేవంత్ రెడ్డి స్వయంగా తన దస్తూరీతో దివ్యంగురాలి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆ ఆహ్వానం మేరకు రజనీకి ప్రత్యేక ఆహ్వానం పంపించారు రేవంత్ రెడ్డి . ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మాజీ సీఎం కేసీఆర్ కు ఆహ్వానం పంపారు. కేసీఆర్ తో పాటు తమిళనాడు సీఎం స్టాలిన్, సీఎం జగన్,

మిగతా 2 లో




# కనిష్ట స్థాయికి పడిపోయిన రూపాయి

జయభేరి, ముంబై, డిసెంబర్ 6:





ఫారెక్స్ రింగ్లో అమెరికన్ డాలర్ బలం ముందు రూపాయి నిలబడలేక పోతోంది, రోజురోజుకూ నీరసపడుతోంది. డాలర్తో పోలిస్తే రూపాయి విలువ మరోమారు జీవితకాల కనిష్ట స్థాయికి చేరుకుంది. రూపాయి తన జీవిత కాల కనిష్ట స్థాయి రూ.83.41కి చేరుకుంది. ఇందులో, ప్రారంభ ట్రేడింగ్లోనే 3 పైసల పతనం నమోదైంది. దేశంలోకి దిగుమతులు పెరుగుతున్నాయి. చెల్లింపుల కోసం వాళ్లకు డాలర్లు కావాలి. ఈ నేపథ్యంలో, దేశీయ దిగుమతిదార్ల నుంచి డాలర్లకు భారీ డిమాండ్

మిగతా 2 లో

# మూడు రాష్ట్రాల్లో కొత్త సీఎంలు

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 6:



టీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు చోట్ల ఘన విజయం సాధించింది బీజేపీ. కాంగ్రెస్ ఖాతాలో ఉన్న ఛత్తీస్గఢ్, రాజస్థాన్నీ కైవసం చేసుకుంది. ఈ రెండు రాష్ట్రాలతో పాటు మధ్యప్రదేశ్లోనూ మరోసారి అధికారంలోకి వచ్చింది. వచ్చే ఏడాది లోక్సభ ఎన్నికలు జరగనున్నాయి. సరిగ్గా వీటి ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల బీజేపీ పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. ఛత్తీస్గఢ్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాలనూ తలకిందులు చేసి బీజేపీ భారీ మెజార్టీ సాధించింది. ప్రభుత్వం ఏర్పాటుకి రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి అభ్యర్థులపైనే మేధోమథనం జరుగుతోంది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే కీలక అభ్యర్థులతో

మిగతా 2 లో

jayabheridaily.com ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## నేడే రథసారధికి పట్టాభిషేకం

తెలంగాణ ముఖ్యమంత్రిగా గురువారం రేవంత్ రెడ్డి ప్రమాణం చేయనున్నారు. దీని కోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశంలోని ప్రముఖులకు ఆహ్వానం వెళ్తోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జగన్ మోహన్ రెడ్డిని అహ్వానించారు. ఆయనతోపాటు ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబును పిలిచారు. తెలంగాణ మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను కూడా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పిలిచారు. తమిళనాడు సీఎం స్టాలిన్కి కూడా ఆహ్వానం అందింది. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఆహ్వానాలు అందాయి. ఎన్నికల్లో సహాయక సహకారాలు అందించిన తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్తోపాటు గాదె ఇన్నయ్య, హరగోపాల్, కంచె ఐలయ్యను ఆహ్వించారు. వివిధ కుల సంఘాల లీడర్లను కూడా ఆహ్వానం పలికారు. ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా సహా ఇతర నేతలందర్నీ ఆహ్వానించారు. ప్రత్యేకంగా వారందరితో సమావేశమై తనకు పదవీ బాధ్యతలు అప్పగించనందుకు కృతజ్ఞతలు చెబుతూనే గురవారం జరిగే పదవీ ప్రమాణోత్సవానికి హాజరుకావాలని రిక్వస్ట్ చేశారు. వీళ్లతోపాటు కర్ణాటక సీఎం సిద్దరామయ్యను, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ను కార్యక్రమానికి ఇన్వైట్ చేశారు.తెలుగు రాష్ట్రాల్లో వేరే పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్లే పరిస్థితి గతం నుంచి లేదు. ఈసారి అలాంటి పరిస్థితి కనిపించనుందా అంటే అనుమానంగా ఉంది. జగన్ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ సీఎం కేసీఆర్ వెళ్లారు. ఇప్పుడు మరి తెలంగాణ సీఎం ప్రమాణానికి ఏపీ సీఎం జగన్ వస్తారా అనేది అనుమానంగానే ఉంది. మరోవైపు రేవంత్ రెడ్డిని సీఎల్పీగా ఎన్నుకట్టు గవర్నర్కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలియజేశారు. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ సంతకాలు చేసిన పత్రాన్ని రాజ్భవన్కు పంపించారు.

తెలంగాణ కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి రాహుల్ గాంధీ ఆసక్తికర ట్వీట్ వేశారు. తెలంగాణ కాబోయే సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు చెప్పారు రాహుల్. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తన ఆరు గ్యారెంటీలు నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో ప్రజాసర్కార్ ఏర్పాటు చేస్తామని అన్నారు రాహుల్. రేవంత్ రెడ్డితో ఉన్న ఫొటోలను రాహుల్ తన ట్వీట్ కి జతచేశారు.ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. ఉదయాన్నే ఆయన మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్ ని కలిశారు. అనంతరం సోనియా గాంధీ ఇంటికి వెళ్లారు. అక్కడ సోనియా, రాహుల్, ప్రియాంకను కలసి ధన్యవాదాలు తెలిపారు. తనకు సీఎంగా అవకాశమిచ్చినందుకు అగ్రనేతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు రేవంత్ రెడ్డి. వారి ఆశీర్వాదం తీసుకున్నారు. హైదరాబాద్ లో రేపు జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి రావాలని వారిని ఆహ్వానించారు.

ఢిల్లీ పర్యటనలోనే తెలంగాణ మంత్రి వర్గంపై కూడా రేవంత్ రెడ్డి మంతనాలు సాగిస్తున్నారు. అధినాయకత్వంతో చర్చలు జరిపి ఆయన తెలంగాణ మంత్రి వర్గం జాబితాపై ఆమోద ముద్ర వేయించుకోబోతున్నారు. రేవంత్ వర్గంతోపాటు.. రేవంత్ ని వ్యతిరేకిస్తున్న సీనియర్ వర్గానికి కూడా మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించే అవకాశముంది. డిప్యూటీసీఎంల దగ్గరే పీటముడి పడే అవకాశమున్నట్టు తెలుస్తోంది. డిప్యూటీలు ఇద్దరు ఉంటారా, లేక ఒకరితోనే(భట్టి విక్రమార్క) సరిపెడతారా అనేది తేలాల్సి ఉంది. మంత్రి వర్గ జాబితా కూడా ఫైనల్ అయితే రేవంత్ రెడ్డి ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు బయలుదేరతారు. మంత్రి వర్గం కూడా కొలువుదీరే అవకాశముంది. దీనికి సంబంధించి ఈరోజు ఢిల్లీలో రేవంత్ రెడ్డి కసరత్తులు పూర్తి చేస్తారు. సీఎంతోపాటు మంత్రి వర్గం కూడా కొలువుదీరితే.. ఆరు గ్యారెంటీల వ్యవహారం కూడా ఓ కొలిక్కి వస్తుంది. తర్వాత ఈనెల 9న ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కృతజ్ఞత సభలోనే ఆరు గ్యారెంటీలపై కీలక ప్రకటన చేస్తారని తెలుస్తోంది. ఆరు గ్యారెంటీలను యథాతథంగా అమలు చేస్తారా లేక అందులో ఏమైనా మెలికలు ఉంటాయా అనేది ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలన్నీ అలాగే అమలు చేయాలంటే బడ్జెట్ కేటాయింపుల్లో సమతూకం ఉండాలి. ఆ దిశగా రేవంత్ రెడ్డి కసరత్తులు చేయాలి, మిగతా విభాగాలకు కేటాయింపులు తగ్గించాల్సి ఉంటుంది. ఎలా చూసినా ఇది కత్తిమీద సాము అని చెప్పాలి.

రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వస్తారని తెలుస్తోంది. ఖర్గే, డీకే.. కూడా ఈ కార్యక్రమానికి వస్తారని అంటున్నారు. తెలంగాణలో తొలిసారి కాంగ్రెస్ పాలన మొదలవుతున్న సందర్భంలో.. విజయోత్సవాలను అగ్రనేతలు సెలబ్రేట్ చేసుకుంటారు. అందులోనూ.. ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో.. కాంగ్రెస్ కేవలం తెలంగాణలో మాత్రమే పరువు దక్కించుకుంది. దీంతో ఈ విజయోత్సవాలను ఘనంగా జరుపుకోవాలనుకుంటున్నారు కాంగ్రెస్ అగ్రనేతలు. మొత్తమ్మీద సీఎం ఎంపిక సాఫీగా పూర్తవడం, ఎలాంటి అసంతృప్తికి అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ అధిష్టానం హడావిడి లేకుండా ఉంది.

## ఇప్పుడు ఏం చేద్దాం..

నుంచి పాల్వాయి స్రవంతి, మిర్యాలగూడ నేత అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, దేవరకొండ నాయకుడు బిల్యానాయక్ వంటి ప్రముఖులు కూడా ఎన్నికలకు కొన్నిరోజుల ముందే కాంగ్రెస్ను వీడి అప్పటి అధికార పార్టీని ఆశ్రయించారు.బీజేపీ నుంచి కూడా చాలా మంది నాయకులు ఎన్నికల వేళ అనేక అంచనాలతో అధికార పార్టీని ఆశ్రయించారు. మానకొండూరుకు చెందిన కళాకారుడు, గాయకుడు దరువు ఎల్లన్న, హుజూర్ నగర్ కు చెందిన గట్టు శ్రీకాంత్ రెడ్డి, సిరిసిల్లకు చెందిన ముఖ్య నేత తుల ఉమ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిక్కెట్ ఆశించి భంగపడిన రాకేశ్ రెడ్డి, వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన అచ్చ విద్యాసాగర్ తదితరులది కూడా ఇప్పుడిదే పరిస్థితి. వైఎస్సార్టీపీ నాయకుడు గట్టు రామచందర్ రావుతో పాటు, ఆ పార్టీ నేత, కళాకారుడు, గాయకుడు ఏపూరి సోమన్న కూడా గులాబీ గూటికి చేరారు.భవిష్యత్ కార్యాచరణపై వారంతా ఇప్పుడు తర్జనభర్జనలు పడుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి వచ్చిన వారు మరీ ఇరకాటంలో పడ్డారు. పార్టీలోనే కొనసాగుతూ అధికార పార్టీ విధానాలపై పోరాడతారా లేదంటే తిరిగి హస్తాన్నే ఆశ్రయిస్తారా అన్నది వేచిచూడాలి. ఒకవేళ తిరిగి సొంతగూటికే చేరినా మునుపటి ప్రాధాన్యం లభిస్తుందా అన్నది సందేహమే. నామినేటెడ్ పోస్టులో, ఎమెల్సీ సీట్లో ఆశించి తిరిగివెళ్లినా ఇప్పటికే పార్టీలో ఉన్న నేతలకే అవి రిజర్వ్ అయిపోయుంటే పరిస్థితి ఏంటన్నది కూడా ఆలోచిస్తున్నారు. కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల పదవుల్లో నియామకాల వరకూ వేచిచూడాలని కూడా కొందరు భావిస్తున్నారు. అయితే, తాము పార్టీపై కోపంతో బయటకు రాలేదని, చిన్నచిన్న అసంతృప్తులు, మనస్పర్థల కారణంగా పార్టీ వీడామని వారు చెప్తున్నారు. వారి భవిష్యత్ కార్యాచరణ ఏమిటన్నది మరికొన్ని రోజులో తేలనుంది.

## దివ్యాంగురాలికి రేవంత్ ఆహ్వానం

టీడీపీ చీఫ్ చంద్రబాబు, కర్ణాటక సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, అశోక్ గెహ్లోట్, భూపేష్ బఘేల్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కాంగ్రెస్ ముఖ్య నేతలు దిగ్విజయ్ సింగ్, వీరప్ప మొయిలీ, కుంతియా, వాయిలార్ రవి, మాణకం తాగూర్, చిదంబరం, మీరాకుమారికి ఆహ్వానం పంపారు. సుశీల్ కుమార్ షిండే, కురియన్ లకు ఆహ్వానం అందింది. వీరిలో ఎంత మంది హాజరవుతారన్నది స్పష్టత లేదు. ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయగానే ఆ హోదాలో ఆయన చేయబోయే తొలి సంతకం ఆరు గ్యారంటీల అమలుపైనే. దానికి తగినట్లుగా అధికారులు సంబంధిత ఫైళ్ళను సిద్ధం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలు వివిధ విభాగాలకు చెందినవి కావడంతో ఆయా శాఖలు వాటి అమలుకు సంబంధించిన మార్గదర్శకాల తయారీపై ఆ తర్వాత కసరత్తు మొదలుపెడతాయి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే తొలి సంతకం ఈ గ్యారంటీలపైనే చేస్తారని రాహుల్గాంధీతో పాటు రేవంత్ కూడా ఎన్నికల ప్రచారం సమయంలో స్పష్టత ఇచ్చారు. దానికి తగినట్లుగానే మొదటి సంతకాన్ని దానికి సంబంధించిన ఫైల్పైన పెడతారని కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో వ్యాఖ్యానించారు. రాహుల్గాంధీ సైతం ప్రజల పాలన ప్రారంభమవుతుందని సిక్స్ గ్యారంటీస్ను అమలు చేయడానికి తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు.రేవంత్రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడానికి ఒక రోజు ముందు సచివాలయ ఉద్యోగుల్లో సంబురాలు మొదలయ్యాయి. ఫస్ట్ టైమ్ రోడ్డు మీదకు వచ్చి సంతోషాన్ని పరస్పరం పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం జరిగినప్పుడు గద్దర్ పాడిన పొడుస్తున్న పొద్దు మీద.. అనే పాట పెట్టుకుని డ్యాన్సులు చేశారు. మరికొద్దిసేపు బతుకమ్మ ఆడారు. సొంత రాష్ట్రం ఏర్పడితే పరాయి రాష్ట్రంలోని వివక్షకు స్వస్తి చెప్పవచ్చని భావించి ఉద్యమంలోకి దూకామని, కానీ సొంత రాష్ట్ర పాలనలో మాత్రం పారదర్శకత, స్వేచ్ఛ లేకుండా తొమ్మిదేళ్ళు పైకి చెప్పుకోలేని బాధలను అనుభవించామని ఉద్యోగులు వాపోయారు. కనీసం ఫోన్ మాట్లాడడానికి కూడా భయపడేవారమని, ఇప్పుడైనా ఇలాంటి భయానక వాతావరణం లేకుండా ప్రజలు కోరుకున్న పాలన వస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# టైం రేవంత్.. రేవంత్ రెడ్డి టీం

**రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ ఒక చారిత్రాత్మకమైన తీర్పును పొందుతుంది.. పది సంవత్సరాల కెసిఆర్ పాలనను వినుకు చెందిన ప్రజలు కాంగ్రెస్కు ఏకంగా గౌరవ ప్రదమైన సీట్లను అందించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోమని ఓ సవాలును విసిరారు... ఇలాంటి విషయాలపై జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ...**





...✍ కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

✍ జయభేరి, హైదరాబాద్ :

పదేండ్ల కల తెలంగాణ రాష్ట్రాన్ని ఇందిరమ్మ రాజ్యాంగ అందించాలని కాంగ్రెస్ కలలుగన్న సమయం రానే వచ్చింది.. రేవంత్ రెడ్డి కథానాయకుడిగా నేటి నుండి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే సమయం తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు పుంతలు తొక్కుతుంది...

**తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దగ్గర నుంచి కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల వరకు అధికారాన్ని కోల్పోయిన పట్టు వదలను విక్రమార్కుడిలాగా కాంగ్రెస్ పార్టీలో చేరిన రేవంత్ రెడ్డి పూర్తిగా అధికారాన్ని కట్టబెట్టే వరకు నిద్రపోకుండా తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలు చుట్టి కెసిఆర్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను పాలన తీరును ఎండగట్టి ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో గౌరవప్రదంగా ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే విధంగా 64 సీట్లు అందించి ఇందిరమ్మ రాజ్యానికి పునాది వేశారు.. ఇది ఒక చరిత్ర తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఈరోజు నుంచి అధికారంలోకి వచ్చింది అని సువర్ణ అక్షరాలతో రాయబడే ఒక అమోఘమైన ఘట్టం... దానికి ఎల్బీ స్టేడియం వేదికగా మారిపోయింది..ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ముందు**

**నేనంటే నేనే ముఖ్యమంత్రిని అనుకొని లాభంగా చేసిన కాంగ్రెస్ సీనియర్ నేతలంతా ఇప్పుడు భవనం పాటిస్తూ అధిష్టాన నిర్ణయానికి లోబడి పని చేయాల్సి వచ్చిన సమయం...**

ఇక అసలు విషయం ఇప్పుడు మనం మాట్లాడుకోవాల్సింది ఒకటి ఉంది... కాంగ్రెస్ లో ఎన్ని సంవత్సరాలు ప్రజాస్వామ్య పరిపాలన అనే పేరుతో అధికారం నాకంటే నాకు అని కొట్లాడుకుని పోట్లాడుకునే సంస్కృతి ఇంతవరకు వారు వదులుకోలేకపోతున్నారు.. ఒకవైపు నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తుంటే ఇంకా లాభం లతో అధికారం కోసం పాకులాడే నేతలను చూస్తేనే జాలిపడాలో సిగ్గుపడాలో తెలియడం లేదు... ఒకవైపు రేవంత్ రెడ్డి టీం ప్రమాణస్వీకారం చేయబోతున్న తరంలో ఢిల్లీలో ఇంకా లాభంగా చేస్తున్న నేతలు మరి వారికి తగ్గ అధికారం వచ్చాక ఎటువైపు తమ అధికార పాలను కొనసాగిస్తారు తెలంగాణ ప్రజలకు సందేహంగా మారుతుంది... అసలే తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉన్న పది సంవత్సరాల కాలంలో అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముళ్ళకంచెను చేపట్టింది..

**కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుండి అధికారంలోకి రానున్న తరుణంలో ఎన్నో సమస్యలు ఎన్నో సందేహాలను నివృత్తి చేస్తూ తెలంగాణ ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి... కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు 6 గ్యారంటీలు పూర్తిగా అమలు ఎప్పుడు చేస్తారంటూ కేసిఆర్ సైన్యం ఎదురుదాడి చేయడానికి సమయం అవుతుంది... కెసిఆర్ ప్రభుత్వంలో వారి చేతిలో ఉన్న మీడియా అనేక సందేహాలను నివృత్తి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందా ఎలా ప్రవేశపెడుతుంది సాధ్య అసాధ్యాలేంటి అనే వాటిపై ఎన్నో ప్రశ్నలను సమాజానికి లేవనెత్తేలా చేస్తోంది... వీటన్నింటికీ రేవంత్ రెడ్డి సమాధానం చెప్పే లాగున రేవంత్ రెడ్డి టీం వర్క్ అవుట్ చేస్తుందా లేదా కాలజ్ఞానంలో మనం పరీక్షించాల్సిందే... పరిపాలన ఒక్కటే కాదు కదా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే రేవంత్ అవినీతిని అన్యాయాన్ని లెక్కకు లెక్క కట్టి తీస్తాను అంటూ కేసిఆర్ పై కేటీఆర్ పై చేసిన వాగ్దానాలను నిజం చేస్తాడో లేదో ఆయనకు ఓటేసిన ప్రజలు అడుగుతున్నారు... కచ్చితంగా తెలంగాణ సమాజానికి కల్వకుంట్ల కుటుంబం దోచుకున్న సొమ్మును తిరిగి ఇచ్చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు మూటలుగానే మిగిలిపోతాయా నిజాలుగా మారుతాయ!?**

ఒకవైపు పరిపాలన మీద దృష్టి సాధించే దిశగా కాంగ్రెస్ టీం పనిచేయకుండా అధికారం కోసం నేటి వరకు ప్రయత్నాలు ఢిల్లీలో లాబీయింగ్ చేస్తూనే ఉంది.. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాల్లో పూర్తిగా అవినీతిమయమైందని కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా సొమ్ములు వెనకేసుకుని ప్రాజెక్టుగా మారిపోయిందని ఆరోపణలు చేసిన ప్రతిపక్ష పార్టీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వాటిపై సమగ్ర చర్యలు చేపట్టి అసలు నిజాలను బయటకు తీస్తారా అన్న సందేహాలు ఇప్పుడు తెలంగాణ ప్రజల్లో బలంగా నాటుకు పోయింది..



**ఇంకోవైపు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలకు అందించే దిశగా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది నేటి రేవంత్ రెడ్డి ప్రమాణంలో మొదటి సంతకం దేనిపై చేస్తాడని ఊహాగానాలు ఇప్పటికే తెలంగాణ పల్లెల్లో కథలుగా చెప్పుకుంటున్నారు కాంగ్రెస్ వాదులు... నిజమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక అగ్ని పరీక్ష... రేపు బిజెపి పార్టీ అధికారాన్ని దక్కించుకోవడానికి జాతీయ నేతలు అంతా తెలంగాణ రాష్ట్రంలో ప్రయత్నం చేసిన వారి ప్రయత్నాలు వృధాగా మిగిలిపోయాయి...**

అలాంటి బీజేపీని ఎదుర్కొనే రీతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి పథకాలు రచించబోతుంది!? ఇంతకాలం అధికారాన్ని చలాయించిన టిఆర్ఎస్ పార్టీ అవినీతి చిట్టాను బయటికి తీసే పనిలో ముందడుగు వేస్తోందా!? సో మొత్తం మీద ఇలాంటి ఎన్నో ప్రశ్నలతో అటు సంక్షేమం అభివృద్ధి ప్రగతి పదం ఆర్థిక పురోగతిని సాధించే దిశగా రేవంత్ రెడ్డి టీం గట్టిగా పనిచేయాలి... అలా పని చేయాలని కోరుకుంటూ రేపటి తెలంగాణ బలిదానాల త్యాగాల ఫలితం అమరవీరుల స్వప్నం తెలంగాణ సంపద తెలంగాణ ప్రజలకు అందించే లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయాలి తీసుకుని నిర్ణయాలలో ప్రజలందరికీ భాగస్వామ్యం చేస్తూ ప్రగతి పథంలో ముందుకు పోవాలని ఆశిస్తూ....

---

▶▶ మొదటిపేజీ తరువాయి

## కనిష్ట స్థాయికి పడిపోయిన రూపాయి

ఉంది. ఈ కారణం వల్లే రూపాయి క్షీణిస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి ద్రవ్య విధానాన్ని సమీక్షించడం ప్రారంభిస్తుంది, సమావేశం ఫలితం శుక్రవారం వెలువడుతుంది. డాలర్లకు డిమాండ్ పెరగడానికి ఇది కూడా ఒక కారణం. డాలర్తో రూపాయి మారకం విలువ మరింత దిగజారి 83.50 స్థాయికి పడిపోవచ్చని అంచనా వేశారు.ట్రేడింగ్లో కూడా డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోయింది, రూ. 83.38 వద్ద ముగిసింది. మరోవైపు, అమెరికా నుంచి కీలక ఆర్థిక డేటా కూడా విడుదల కావల్సి ఉంది, రూపాయి విలువపై అది స్పష్టమైన ప్రభావం చూపుతుంది. ప్రపంచంలోని ఆరు ప్రధాన కరెన్సీలతో US డాలర్ స్థితిని ప్రతిబింబించే డాలర్ ఇండెక్స్ 103.62 స్థాయి వద్దకు చేరింది, 0.09 శాతం క్షీణించింది. గ్లోబల్ ఆయిల్ బెంచ్మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ కూడా 0.05 శాతం తగ్గి బ్యారెల్కు 77.99 డాలర్ల వద్దకు చేరింది. స్టాక్ మార్కెట్ డేటా ప్రకారం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదార్లు (FIIs Data) సోమవారం రూ. 2,073.21 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నెట్ సెల్లర్స్గా ఉన్న ఎఫ్ఐఐలు, నవంబర్ నెలలో నెట్ బయ్యర్స్గా టర్న్ అయ్యారు. అదే పంథా డిసెంబర్ ప్రారంభంలోనూ కొనసాగుతోంది. ఇప్పుడు అందరి చూపు రెపో రేటుపైనే ఉంది. అయితే, ద్రవ్యోల్బణం రేటు 5 శాతం దిగువకు పడిపోయే అవకాశం చాలా తక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో, తన స్టాండ్లో RBI ఎటువంటి మార్పు చేయకపోవచ్చు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నాలుగు MPC సమావేశాలు జరిగాయి. ఆ నాలుగు సమావేశాల్లోనూ రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు.

## మూడు రాష్ట్రాల్లో కొత్త సీఎంలు

సమావేశమయ్యారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు చర్చించారు. ఈ సమావేశంలో మూడు రాష్ట్రాలకు ముఖ్యమంత్రి రేస్లో ఉన్న అభ్యర్థులతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. మూడు రాష్ట్రాల పార్టీ ఇన్చార్జ్లతోనూ సమావేశమయ్యారు అమిత్షా, జేపీ నడ్డా. అయితే... బీజేపీ జాతీయ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

ప్రత్యేకంగా పరిశీలకులను నియమించనుంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ఈ పరిశీలకులు సమావేశాలు నిర్వహించనున్నారు. ఆ తరవాత ముఖ్యమంత్రి అభ్యర్థిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. మధ్యప్రదేశ్కి ఇప్పటి వరకూ శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అయితే..ఈ సారి ఆయనకు పోటీగా పలువురు కేంద్రమంత్రులు ఈ రేస్లో ఉన్నారు. ప్రహ్లాద్ పటేల్, జ్యోతిరాదిత్య సింధియా, నరేంద్ర సింగ్ తోమర్తో పాటు కైలాశ్ విజయ్వర్గియ కూడా పోటీ పడుతున్నారు. ఇక రాజస్థాన్లోనూ ముఖ్యమంత్రి రేస్లో చాలా మందే ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, లోక్సభ స్పీకర్ ఓం బిర్లాతో పాటు కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ బీజేపీ ప్రెసిడెంట్ సీపీ జోషి, దియా కుమారి, మహంత్ బాలాకాంత్ రేసులో ఉన్నారు.

ఛత్తీస్గఢ్లో మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్ ముఖ్యమంత్రి రేసులో ప్రధానంగా కనిపిస్తున్నారు. ఛత్తీస్గఢ్ బీజేపీ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ సావో, ప్రతిపక్ష నేత ధరమలాల్ కౌశిక్, మాజీ IAS అధికారి ఓపీ చౌదరి కూడా ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్నారు. అయితే..హైకమాండ్ మాత్రం ఇంకా ఎవరినీ ఫైనల్ చేయలేదు. మరికొద్ది రోజుల్లో ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశముంది.

# నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ వ్యాపారంలో రాణించాలి

**జయభేరి, కాప్రా :**

మహేష్ నగర్ లో తాజా రెస్టారెంట్, టిఫిన్ సెంటర్ ని బుదవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిచినా తరువాత మొదటిసారి రెస్టారెంట్ యాజమాన్యం రాజ్ కుమార్, యదిగిరి రెడ్డి ల ఆహ్వానం మేరకు హాజరై ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామీ, మహేష్ నగర్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాసం వెంకట హరి, సంయుక్త కార్యదర్శి తునికి మహిపాల్ రెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి నర్సింగ రావు, పిర్జాది గూడ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రవీందర్, పైళ్ళ హరినాథ్ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం

- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి తో సాధ్యం
- ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి పేరును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికల సంబరాలు చేసుకోవడం జరిగింది. హైదరాబాదులో ని లాల్ బహుదూర్ శాస్త్రి స్టేడియం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం జరగబోతుంది.ఈ తరుణంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరును ఖరారు చేసినందుకు ముందుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణ ప్రజలు కెసిఆర్ నియంతృత్వ పాలనలో విసుకు చెంది, రేవంత్ రెడ్డి లాంటి ప్రజా సేవకుడికి పట్టం కట్టారని, ప్రజల ఆకాంక్షలను, నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు ఉచిత గ్యారెంటీలను పారదర్శకంగా పటిష్టంగా అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస.




## ఎంతోమంది మానసిక.. మనోధైర్య వికలాంగులకు చేయూత

**జయభేరి, మేడిపల్లి :**

చిన్నపిల్లల మార్గదర్శక కేంద్రం గత 50 సంవత్సరాల నుండి రామంతపూర్, పీర్జాదిగూడ, ఘట్కేసర్ ఏరియాలో మానసిక వికలాంగుల పునరావాస కేంద్రాలను స్థాపించి విజయవంతంగా నడిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్, మణిపూర్ స్టేట్స్ లో కూడా ఎవరైతే మారుమూల ప్రాంతాలైన రూరల్, ట్రైబల్ ఏరియాస్ లో ఉంటారో వారి దగ్గరకు వెళ్లి వారి కోసం రిహాబిటేషన్ సెంటర్స్ ను ప్రారంభించి వారికి సేవలను అందిస్తుంది. ఈ 50 సంవత్సరాల నుండి ఎంతోమందికి పునరావాసం కల్పించారు ఎంతోమంది మానసిక, మనోధైర్య వికలాంగులకు చేయూతను అందిస్తూ, వారు స్వతహాగా సమాజంలో బ్రతుకు సాగించుటకు తోడుగా ఉంటూ ఎంతోమంది మానసిక వికలాంగులకు సహాయపడుతుంది. ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందించిన చిన్నపిల్లల మార్గదర్శక కేంద్ర యాజమాన్యం వారికి ధన్యవాదములు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, చైల్డ్ గైడెన్స్ సెంటర్ సిబ్బంది డైరెక్టర్ రజిని, జనరల్ సెక్రెటరీ జైనీ రోస్ కుమారి, మిస్ షీలా స్పెషల్ ఎడ్యుకేటర్, లక్ష్మి కోఆర్డినేటర్, అనిత అసిస్టెంట్ ప్రిన్సిపల్ తదితర పాల్గొనడం జరిగింది.



## సీనియర్ సిటిజన్ నూతన భవన ప్రారంభోత్సవం

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ లో సీనియర్ సిటిజన్ నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెలే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి, గోకుల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్కయ్య, సాంబశివరావు, స్వామి, చేవూరి సుదర్శన్, మల్లాపూర్ కాలనీ ల సంక్షేమ సంఘాల నాయకులు స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెలే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. స్వయం కృషి తో నిర్మించికున్న భవనానికి అన్ని వసతులు కలిపిస్తానని హామీ ఇచ్చారు. ఆశ్రయం పథకం లో సీనియర్స్ కు కావలిసిన సౌకర్యాల కల్పన అందజేస్తా అన్నారు. భవనంలో లైబ్రరీ, యోగ, అధ్యాత్మిక కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుందన్నారు. అదే విధంగా అన్ని పథకాలను సీనియర్స్ కు అమలు అయేవిధంగా కృషి చేస్తానన్నారు. చెవూరి అన్నదానం కార్తీక మాస వన భోజనం కార్యక్రమాన్ని ఈ నూతన భావనం లో నిర్వహించడం పట్ల ఉప్పల్ ఎమ్మెలే బండారి లక్ష్మ రెడ్డి, ఉషశ్రీ దంపతులను అభినందించారు. ఈ కార్యాక్రమంలో Aasra రాష్ట్ర నాయకులు. P నాగేశ్వర్ రావు, కాప్రా ప్రాంత సీనియర్ సిటిజెన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

ఈసిఐఎల్ X రోడ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఆర్థిక వేత్త, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా.. ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, గిరి బాబు, BRS నాయకులు మహేష్, మనెమ్మ, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న రేవంత్

**రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి - శేరి సవితారెడ్డి**

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ ముఖ్యమంత్రిగా నేడు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు, కాంగ్రెస్ సీనియర్ నాయరాలు శేరి సవితారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా శేరి సవితారెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగు చెందారని, అందుకే ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రజలందరూ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం కావాలని యావత్ తెలంగాణ ప్రజలు ఎదురుచూశారని, అందుకు కాంగ్రెస్ హై కమాండ్ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడంతో తెలంగాణ ప్రజలలో, కార్యకర్తల్లో, నాయకులలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దశాబ్దకాలం నుండి పాలిస్తున్న కుటుంబ అరాచక బానిసత్వ పాలన అంతం అయ్యిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేసిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు కోరుకున్న ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని ప్రకటించినందుకు అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## అంబేద్కర్ ఆశయసాదనకు పాటు పడాలి

**జయభేరి, సూర్యాపేట :**

బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు. బీఎస్పీ నాయకులు అడ్వకేట్ బాణాల విజయకుమార్ అన్నారు. వారు నేడు వర్ధంతి కార్యక్రమం లో మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోరైతుబజారు చౌరస్తావద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుడిగ మల్లేష్ యాదవ్ జిల్లా నాయకులు అడ్వకేట్ మాంద్రా మల్లయ్య యాదవ్, బానోతు అమ్రునాయక్ , దారావత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నో అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు

**జయభేరి, శాలిగౌరారం :**

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి గత రెండు ఏండ్లుగా తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ మహిళా ఎమ్మెల్యే అభ్యర్థిగా కోతి ఇందిరా నామినేషన్ వేస్తూ వస్తున్నారు.. ఈ సమయంలో గత కొన్ని నీళ్లుగా శాలిగౌరారం గ్రామ వాస్తవ్యులు గా ఉంటూ మండలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ ప్రజా సమస్యల గురించి పోరాడుతూ వస్తున్న ప్రజలు కమ్యూనిస్టు పార్టీని నమ్మే పొజిషన్లో లేకపోవడం వలన నేను ఓటమిపాలు అయ్యానంటూ వేదన చెందారు.. నిజానికి ఒక మహిళగా ప్రతి ఇంటి ఆడబిడ్డగా నన్ను ప్రజలందరూ దీవించిన ఓటు వేసే విషయంలో పూర్తిగా మరచిపోయారు అలాగే నమ్మిన వాళ్లు సైతం నట్టేట ముంచారు అంటు తాను చేసిన ప్రయత్నం ప్రజలందరికీ అర్థమయ్యే ఉంటుంది మల్ల వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా నిలబడతానంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.. శాలిగౌరారం మండలం ప్రతి గ్రామంలో తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ అంటే ఏమిటో రోజు చేయడానికి నేనే ఒక ఉదాహరణగా మారాలంటే మండలంలోని అనేక మహిళా సమస్యలను పరిష్కరించిన ఘనత నాకే దక్కుతుంది అని వివరిస్తూ కచ్చితంగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేస్తానని, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు...



## అంబేద్కర్ వర్ధంతి అంటే పూలమాలలు వేయడమే కాదు

**జయభేరి, హైదరాబాద్ :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని దిశ మహిళా సేవా సమితి అధ్యక్షురాలు కోతి ఇందిరా, ట్రెజరర్ కడారి నిర్మల తో పాటు దిశ మహిళా సేవా సమితి మెంబర్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా కోతి ఇంద్ర మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చరిత్ర ఎన్నటికీ మరిచిపోదని కొత్తగా వచ్చిన రాష్ట్రంలో అంబేద్కర్ సాక్షిగా ప్రజా సంక్షేమం అభివృద్ధి జరగాలని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆదేశాలు అడుగులు వేయాలని కోరారు... కడారి నిర్మల మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతి ఒక్క రాజకీయ నాయకులు రాజకీయంలో రాజకీయం చేస్తారు. కానీ ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని అవినీతిమయం చేస్తున్నారని కచ్చితంగా అంబేద్కర్ వాదులు దీన్ని ఖండించాలని అంబేద్కర్ వర్ధంతి అంటే పూలమాలలు వేయడమే కాదు ఆయన ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్క అంబేద్కర్ వారసులు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.



**మల్లపూర్ అంబేద్కర్ భవన్ వద్ద భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**

**జయభేరి, కాప్రా**

jayabheridaily.com
ప్రభాత జయభేరి

# చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీసర్లు, సానిటేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దోమల నివారణలో భాగంగా గతంలో లాగా "ఎలెక్ట్రానిక్ స్ప్రే మిషన్" ద్వారా ప్రతి ఇంటికి దోమల మందు పిచికారి చేపట్టాలని అధికారులను సూచించారు. ఇంటి లోపల గోడలపై పిచికారీ చేసే దోమల మందు సింజెంట వారి ఐకాన్ (Syngenta ICON) క్రిమి సంహారక మందు వల్ల ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవని, ఈ మందు ద్వారా ఇంట్లోకి దోమలు రాకుండా నివారించ వచ్చని, మందు పిచికారి చేసిన ప్రదేశాలలో నీటితో కడగటం వంటివి చేయడం ద్వారా మందు ప్రభావం తగ్గుతుందని తెలిపారు.






వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. నగర పరిధిలో తడి, పొడి, హానికారక చెత్తను వేరు చేసి సేకరణ, నిర్వహణను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించడంతో పాటు 100% చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఆస్తిపన్నుతో పాటు ట్రేడ్లైసెన్సుల ఫీజులు కూడా వసూలు చేయడం, ట్రేడ్ లైసెన్సు పొందని వ్యాపారులకు లైసెన్సులు జారీచేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జ్యోతి ,RO శ్రీనివాస్ రెడ్డి,AE బిక్షపతి,బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

✍ జయభేరి, మేడ్చల్ :

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, మహోన్నత వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. దేశంలోని అట్టడుగు, పేద వర్గాల ప్రజల కోసం ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గోమారం రమణా రెడ్డి, కౌన్సిలర్లు చాపరాజు, నాయకులు పోచయ్య,మల్లేష్ గౌడ్, రేగురాజు, నవీన్ యాదవ్,మురళి,మహేష్,లక్ష్మణ్, రంజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కిష్టాపూర్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

✍ జయభేరి, మేడ్చల్ :

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళల అభ్యునతికి అంబేద్కర్ చూపిన మార్గాల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కౌన్సిలర్ తుడుం గణేష్ సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారం మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులో కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దళితులను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లను తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళల అభ్యునతికి అంబేద్కర్ చేసిన కృషి యావత్ భారతదేశ ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. సమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు . భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మహా మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**గుండ్లపోచంపల్లిలో ఘనంగా డా||బిఆర్ అంబేద్కర్ వర్ధంతి**

✍ జయభేరి, మేడ్చల్ :

భారత దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ భేరి బాలరాజు అన్నారు. బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ భేరి బాలరాజు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల ఐక్యత, హక్కులకు నిదర్శనం అంబేద్కర్ రాజ్యాంగం అని తెలిపారు. ప్రజలంతా ఆర్థికంగా, సామాజిక పరంగా సమానత్వం సాధించడమే అంబేద్కర్ లక్ష్యం అని చెప్పుకొచ్చారు. విద్యను అన్ని వర్గాల ప్రజలకు అందించడం అంబేద్కర్ ఆశయం అని స్పష్టం చేశారు. అందరూ అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేముల రాములు, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఫిలిప్స్, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది హరికృష్ణ, శేషిదర్ రెడ్డి, సంతోష్, విజయ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్

✍ జయభేరి, ఉప్పల్ :

బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని బుధవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రవల్లి లోని కేసిఆర్ ఫామ్ హౌస్ లో భాస్కర్ యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. మేడ్చల్ జిల్లా లో అన్ని ఎమ్మెల్యే స్థానాలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేసిన విషయాన్ని కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

✍ జయభేరి, ఉప్పల్ :

నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ తన జీవితాన్ని దేశ ప్రజల కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు. అహర్నిశలు కృషి చేసి మహోన్నతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించి, సమసమాజ స్థాపనకు పాటుపడ్డారని ఆయన సేవలను కొనియాడారు. సమానత్వం కోసం రాజీలేని పోరాటం చేశారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని గట్టిగా నినదించిన వ్యక్తి. రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు పరచడమే ఆయనకు ఘనమైన నివాళని తెలిపారు. ప్రపంచం గర్వించే మేధావి అంబేద్కర్ ను స్మరించుకోవడం ప్రతి భారత పౌరుడి భాధ్యతని ఈ సందర్భంగా వారు



గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు మేకల శివారెడ్డి, సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొండ్ర రాములు, పల్నాటి డేవిడ్, సంఘ ప్రతినిధులు రాంచెర్ల బలరాం, పొడిశెట్టి కృష్ణ, విబి నరసింహ, పల్లె నర్సింగ్ రావు, నీరుడు అంజన్ కుమార్, పల్లె రాములు, దేవుళ్ళ పురుషోత్తం, మాస శేఖర్, అల్లిబిల్లి మహేందర్, పార్నంది నర్సింగ్ రావు, డాక్టర్ అశోక్, పల్నాటి కిష్టయ్య, బొల్లం లక్ష్మణ్, మారపాక నాగయ్య ,సాయిలు, రాంచందర్ తదితర వివిధ పార్టీల, సంఘాల నాయకులు హాజరయ్యారు.




## అంబేద్కర్ సేవలు మరువలేనివి

✍ జయభేరి, డిసెంబరు 7 :

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని శామీర్ పేట్ ఎంపిపి ఎల్లుబాయి బాబు అన్నారు. శామీర్ పేట్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే భారతదేశ పౌరులకు హక్కులు సాధ్యమయ్యాయని వివరించారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుంకి మల్లేష్, నాగరాజు, లింగం, మురళి, బాలేశ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

✍ జయభేరి, డిసెంబర్ 7:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ జాము రవి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సెవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల కే కాక ప్రతి ఒక్కరికి ఆయన చూపిన దిశా నిర్దేశం ఒక గీటురాయి వంటిదని, ఇటువంటి మహామనిషి మన దేశంలో పుట్టడం భారత జాతి కి గర్వకారణమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలు



పాటించి భారతావని ప్రతిష్టను మరింతగా ఇనుమడింప జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో దృశ్యం మర్డర్

✍ జయభేరి, అనంతపురం, డిసెంబర్ 6:

అనంతపురం సిటీ లో దృశ్యం సినిమా తరహాలో యువకుడి మర్డర్ కలకలం రేపింది. డబ్బు అడిగిన స్నేహితుడిని సుపారి గ్యాంగ్ తో అంతమొందించి ఆధారాలు లేకుండా చేయాలని భావించారు. కానీ ఎట్టకేలకు పోలీసులకు దొరికిపోయారు. వివరాలు.. బెంగళూరుకు వెళ్లిన తన కుమారుడు మహమ్మద్ అలీ తిరిగి ఇంటికి రాలేదని అనంతపురం సిటీ మున్నానగర్కు చెందిన పాపాసాబ్ ఇబ్రహీం వన్ టౌన్ పోలీసులకు ఈనెల 1వ తేదీన ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పక్కా సమాచారంతో ప్రధాన అనుమానితుడైన మహమ్మద్ రఫీక్ ను స్థానిక వినాయకనగర్ వద్ద అరెస్టు చేశారు. విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. నిందితుడు మహమ్మద్ రఫీ, హత్యకు గురైన మహమ్మద్ అలీ మంచి స్నేహితులు. ఇద్దరు కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం, పాల్కాన్ ఎక్స్పోర్ట్ & ఇంపోర్ట్ ట్రేడింగ్ కంపెనీ ఇలా రకరకాల వ్యాపారాలు కలిసి చేశారు. లక్షల్లో నష్టపోయారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. దీంతో మహమ్మద్ అలీ వ్యాపారాల్లో తాను పెట్టిన డబ్బును తిరిగి చెల్లించాలని తరుచూ అడిగేవాడు. అంతే కాకుండా మహమ్మద్ రఫీక్ ఇంట్లో లేనప్పుడు మహమ్మద్ అలీ తరుచూ స్నేహితుడికి ఇంటికి వెళ్లేవాడు. దీంతో అలీని చంపేస్తే



అన్ని సమస్యలు తీరిపోతాయని భావించాడు. తన స్నేహితుడైన మంగళ కేసన్నగారి రాము అలియాస్ శివరాం సాయం కోరాడు. అందుకు అంగీకరించిన శివరాం రూ. 50 వేలు అడ్వాన్సు తీసుకుని గుజ్జల శివ కుమార్, గుజ్జల చంద్ర శేఖర్, గుజ్జల హరి, గుజ్జల కృష్ణలను అనంతపురం పంపించాడు. మహమ్మద్ రఫీ బావ షేక్ సిద్ధిక్ అలీకి చెందిన ఫర్నీచర్ గోడౌన్కు మహమ్మద్ అలీను పిలిచి హత్య చేశారు. డెడ్ బాడీ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు మహమ్మద్ రఫీక్, కరిష్మాలు ప్లాన్ చేశారు. కారులో డెడ్ బాడీని కారులో తరలించి ప్రకాశం జిల్లా గిద్దలూరు నల్లమల్ల అడవుల్లో కాల్చివేయాలని స్కెచ్ వేశారు. తాడిపత్రి, బుగ్గ, జమ్ములమడుగు మీదుగా ప్రొద్దుటూరు వెళ్లగానే కారు మరమ్మతులకు గురైంది. అక్కడి నుంచి తిరిగి అనంతపురంలోని నారాయణపురం ఇందిరమ్మ కాలనీలో మహమ్మద్ రఫీక్ నిర్మిస్తున్న కొత్త ఇంటికి తీసుకెళ్లారు. అతి దగ్గర బంధువు చనిపోయాడని, కుష్టు వ్యాధి ఉండటంతో అక్కడికి తీసుకొచ్చామని చుట్టు పక్కల వారిని కూడా నమ్మించారు. 28వ తేదీ అర్ధరాత్రి దాటాక ఆ శవాన్ని నారాయణపురం సమీపంలోని శ్మశాన వాటికకు తీసికెళ్లి పెట్రోలు పోసి ఆనవాళ్లు లేకుండా కాల్చేశారు. హత్యకు సహకరించడం, కారును దాచడంలో షాహీనా, కరణం శ్రీనివాస్ ఫణీల పాత్ర ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రధాన నిందితులు షేక్ కరిష్మా, షేక్ గౌసియా, షేక్ సిద్ధిక్ అలీని స్థానిక మిర్చి యార్డు వద్ద, మిగతా ఐదుగురు నిందితులను బత్తలపల్లిలో అదుపులో తీసుకుని విచారించాక అరెస్టు చేశారు. మొత్తం 11 మంది నిందితులను అరెస్ట్ చేసి. కారు, రెండు బైకులు, ల్యాప్టాప్, ఐదు సెల్ఫోన్లు, రూ. 35 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

## అల్లు అర్జున్ ఫ్రెండ్ కేశవ పై కేసు నమోదు

✍ జయభేరి, హైదరాబాద్ :



పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పక్కన సహాయ నటుడి పాత్ర పోషించిన జగదీశ్ అలియాస్ పుష్ప సినిమాలో కేశవ పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఓ మహిళా జూనియర్ ఆర్టిస్టు మరో వ్యక్తితో ఉండగా జగదీశ్ ఫొటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని, జగదీశ్ మహిళా ఆర్టిస్టును బెదిరించినట్లుగా ఆరోపణ. బెదిరింపులకు పాల్పడిన జగదీశ్ ను పంజాగుట్ట పోలీసులు బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చారు. జగదీశ్ వేధింపులతో పంజాగుట్ట పరిధిలో నివాసం ఉంటున్న ఆ మహిళ జూనియర్ అర్టిస్టు. గత నెల 29న ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు మహిళ ఆత్మ హత్యకు గల కారణాలను సేకరించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..మహిళ గత నెల 27న ఓ వ్యక్తితో ఉన్న సమయంలో ఆమెకు తెలియకుండా జగదీశ్ ఫొటోలు తీశాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించాడు. దీంతో ఏం చెయ్యాలో అర్థం కాక మనస్తాపానికి గురైన మహిళ ఆర్టిస్ట్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్న బండారు జగదీశ్ అలియాస్ కేశవ ను ఇవాళ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఆత్మహత్య చేసుకున్న మహిళతో గతంలో జగదీశ్ కు సినీ రంగంలో పరిచయం ఉందని పోలీసులు తెలిపారు.

# ఈ సారి పండక్కి నా సామిరంగ..

మోడ్రెన్ లుక్‌తో మురిపించినా, విలేజ్ లుక్‌లో మెరిపించినా.. ఎలా చూసినా.. ఎటునుంచి చూసినా నాగార్జున స్టైలే వేరు. ఆయన్ని వెండితెర మన్మథుడు అనేది అందుకే. నాగ్ ప్రస్తుతం 'నా సామిరంగ' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. చంద్రబోస్ రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచిన 'ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది..' అంటూ సాగే ఈ సినిమాలోని తొలిపాటను మేకర్స్ త్వరలో విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా పోస్టర్‌ని విడుదల చేశారు. వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌పై కాలు వేసి, బీడీ కాలుస్తూ పక్కా మాస్‌గా ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు నాగ్. విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి శ్రీనివాస్ చిట్టూరి నిర్మాత. సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది. నాగార్జున కెరీర్‌లోనే ఇప్పటివరకూ చేయని విభిన్నమైన పాత్రను ఇందులో చేస్తున్నారని, కథ, కథనాలు వాస్తవికతకు అద్దంపట్టేలా ఉంటాయని దర్శకుడు చెప్పారు. ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కరుణకుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాణం చివరిదశకు చేరుకున్న ఈ చిత్రానికి మాటలు: ప్రసన్నకుమార్ బెజవాడ.






## నేను ఏ బ్రాండ్‌నీ ప్రమోట్ చేయలేదు..

డీప్ ఫేక్ వీడియోలు దేశానికే పెద్ద సమస్యగా మారాయి. సామాన్యుల దగ్గర్నుంచి సెలబ్రిటీల వరకూ చాలామంది వీటి బారిన పడుతున్న పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నది. ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ వీటి బారిన పడుతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇప్పుడు బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా వంతు వచ్చింది. ఆమె డీప్ ఫేక్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నది. ప్రియాంక పాత వీడియోలో ఆమె వాయిస్ మాత్రం మార్చేసి, తాను ఓ నకిలీ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు లిప్‌సింక్ చేశారు. ఆ బ్రాండ్ వల్ల తన వార్షిక ఆదాయం బాగా పెరిగిందని, కాబట్టి అందరూ దాన్ని వాడాలని ప్రియాంక చెబుతున్నట్టు ఆ వీడియోను క్రియేట్ చేశారు. దీనిపై ప్రియాంక స్పందిస్తూ.. 'నేను ఏ బ్రాండ్‌నీ ప్రమోట్ చేయలేదు. ఇది నిజంగా దారుణం. నా వీడియోలో వాయిస్‌ని మార్చేసి, నేనే చెబుతున్నట్టు తయారు చేసి విడుదల చేశారు. దయచేసి ఈ వీడియోను నమ్మొద్దు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. లేకపోతే ముందుముందు చాలా దారుణాలు చూడాల్సొస్తుంది.' అంటూ వాపోయింది ప్రియాంక.




## వరుడు ఎవరంటే.?

రంగులరాట్నం, ఉనికి, తెల్లవారితే గురువారం చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ అందాల హీరోయిన్ చిత్ర శుక్ల పెళ్లిపీటలెక్కబోతుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ పోలీస్ అధికారితో చిత్ర శుక్ల ఏడడుగులు వేసేందుకు రెడీ అయింది. మరో రెండు రోజుల్లో వివాహం జరగనుండగా, ప్రస్తుతం ఈ ఇద్దరూ పెళ్లికి ముందు జరిగే కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఇక ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలను చిత్ర శుక్ల సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మధ్యప్రదేశ్‌కి చెందిన చిత్ర శుక్లా.. పులి, నేను శైలజ లాంటి సినిమాల్లో సైడ్ క్యారెక్టర్‌గా నటించి తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016 లో శ్రీ విష్ణు హీరోగా వచ్చిన 'మా అబ్బాయి సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం తెలుగులో 'రంగుల రాట్నం', సిల్లీ ఫెలోస్, తెల్లవారితో గురువారం, పక్కా కమర్షియల్, ఉనికి, హంట్ తదితర చిత్రాల్లో నటించింది.

## గర్ల్‌ఫ్రెండ్‌గా నేషనల్ క్రష్

రష్మికను అందరూ 'నేషనల్ క్రష్' అని ముద్దుగా పిలుస్తుంటారు. దానికి తగ్గట్టే పుష్ప, యానిమల్ సినిమాలతో జాతీయస్థాయిలో యువతరం కలలరాణిగా అవతరించింది రష్మిక. ఇప్పటివరకూ హీరోల పక్కన జతకట్టి సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ అందం.. తొలిసారి లేడీఓరియెంటెడ్ సినిమాలో తళుక్కున మెరవనుంది. అన్నీ తానే అయ్యి సినిమాను భుజాలపై మోయడానికి రెడీ అయిపోయింది. ఆ సినిమానే 'ది గర్ల్ ఫ్రెండ్'. మాస్ మూవీమేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి ప్రతిష్టాత్మక గీతాఆర్ట్స్‌సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి విద్య కొప్పినేని, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో మొదలైంది. రష్మికకు, సినిమా టీమ్‌కు సమర్పకులైన అల్లు అరవింద్ దీవెనలందించారు. నిరవధికంగా 20రోజులపాటు జరిగే ఈ షెడ్యూల్‌లో రష్మికతోపాటు కీలక నటీనటులందరూ పాల్గొంటారు. ఇదో వైవిధ్యమైన ప్రేమకథ అని, ఒక సూపర్‌హిట్ సినిమాకు పనిచేస్తున్నామనే పాజిటివ్ ఫీలింగ్, కాన్ఫిడెన్స్‌తో షూటింగ్ మొదలుపెట్టామని మేకర్స్ చెప్పారు.





## మనసులకు హత్తుకునే బబుల్‌గమ్

రాజీవ్ కనకాల, సుమ కనకాల దంపతుల కుమారుడు రోషన్ కనకాల హీరోగా పరిచయమవుతున్న సినిమా 'బబుల్‌గమ్'. మానస చౌదరి కథానాయిక. రవికాంత్ పేరేపు దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మహేశ్వరి మూవీస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని మూడవ గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. 'జానూ...' అంటూ సాగే ఈ పాటను అనంతశ్రీరామ్ రాయగా, శ్రీచరణ్ పాకాల స్వరాలందించారు. జావెద్ అలీ ఆలపించారు. లోతైన సాహిత్యంతో తయారైన ఈ పాట మనసుల్ని హత్తుకుంటుందని, విడుదలైన రెండు పాటలూ శ్రోతల్ని అలరించాయని, ఈ మూడో పాట కూడా అందరికీ నచ్చుతుందని మేకర్స్ నమ్మకం వెలిబుచ్చారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com